## క్లుప్తంగా

### 108 వాహనం తనిఖీ



మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 108 అంబులెన్స్ వాహనాన్ని 108 ప్రోగ్రాం మేనేజర్ నసీరూదీన్, జిల్లా అధికారి రాజునాయ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలోని మెడిసిన్స్, మెడికల్ ఎక్విప్మెంట్స్, రికార్డులను పరిశీలించి వర్కింగ్ కండిషన్ చెక్ చేశారు. అలాగే అంబులెన్స్ సేవలపై డాక్టర్ వినయ్‌భాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. 108కి ఫోన్ రాగానే మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటీ మహేష్, పైలెట్ సంపత్ ఉన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్‌లో గంటల ప్రతిపాదికన కెమిస్ట్రీ సబ్జెక్టు బోధించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేశ్ మంగళవా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పీజీటీ కెమిస్ట్రీ పోస్టుకు బీఈడీ అర్హత ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా జిరాక్స్ పత్రాలతో 17న పాఠశాలలో నిర్వహించే డెమో క్లాస్‌కు, ఇంటర్వ్యూకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

### ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



మొగుళ్లపల్లి: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతుగల్లు వాగు నుంచి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా బద్దంపల్లి గ్రామానికి చెందిన యాళ్ల కిరణ్, సామల నిరంజన్‌రెడ్డి, బద్దం జైపాల్‌రెడ్డి, యాళ్ల చిరంజీవిలు సొంత ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా పోలీసులు ముల్కలపల్లి శివారులో పట్టుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు.

**నిజాంపల్లిలో..**

రేగొండ: ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బదులుగా అధిక ధరకు ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య తెలిపారు. మండలంలోని నిజాంపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారునికి అధిక ధరకు తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్‌ను సీజ్ చేసి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### సమస్యల పరిష్కారమే లక్ష్యం

రేగొండ: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మండల కేంద్రంలోని కార్యాలయంలో లోకల్ కోర్టు ఏర్పరచినట్లు సబ్ ఇంజనీర్ రాజు మంగళవారం తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పుట, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు వంటి వాటికి రాత పూర్వకంగా వినియోగదారులు ఫిర్యాదులు అందిచ్చవచ్చని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

### పారిశుద్ధ్య పనులు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో పలు వార్డుల్లో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో చెత్తచెదారాన్ని తొలగించారు.

### నియామకం



ములుగు రూరల్: కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (పీఈటీఏ)అధ్యక్షుడిగా ములుగు డిగ్రీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జాటోతు సోమన్న ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం సోమన్నను శాలువాలతో సన్మానించారు. యూనివర్సిటీ పరిధిలో క్రీడాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# ‘చెరువు’ ఎన్నికలెప్పుడో?

- 2006లో నీటి సంఘం ఎన్నికల నిర్వహణ
- పట్టించుకోని ప్రభుత్వాలు

మొగుళ్లపల్లి: పదిహేడేళ్లుగా ప్రభుత్వాలు చెరువు నీటి సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదు. దీంతో చెరువులు అధ్వానంగా మారుతున్నాయి. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా గత ప్రభుత్వం చెరువులు, కుంటలకు మరమ్మతు చేసినా నీటి విడుదల, మరమ్మతులపై దృష్టి పెట్టేవారు కరువయ్యారు. ఒకప్పుడు చెరువుల అభివృద్ధి, నిర్వహణ, ఆయకట్టుకు నీటి విడుదల పర్యవేక్షణ పనులను నీటి సంఘాల పాలకవర్గాలు చేపట్టేవి. పదిహేడేళ్లుగా ప్రభుత్వాలు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఈ పర్యవేక్షణ లేకుండాపోయింది. దీంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతోన్నారు. కొన్ని గ్రామాల్లో పనులు చేపట్టకముందే నిధులు కాజేశారన్న ఆరోపణలు వచ్చాయి.

**15 చెరువులకు ఎన్నిక..**

100 ఎకరాల ఆయకట్టు ఉన్న ప్రధాన చెరువులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేవారు. ఈ మేరకు మండలంలో మొగుళ్లపల్లి, రంగాపురం, మొట్లపల్లి, మెట్టుపల్లి, వేములపల్లి, ఆకినపల్లి, పెద్ద కోమటిపల్లి, పర్లపల్లి, పిడిసిల్ల, పోతుగల్లు, ఇస్సిపేట, ములకలపల్లి, పాత ఇస్సిపేట, మొదరుమట్ల, కొర్కిశాల మొత్తం 15 చెరువులకు నీటి సంఘాల ఎన్నికలను నిర్వహించేవారు. ఆయా చెరువు ఆయకట్టు రైతులు ఇందులో ఓటర్లుగా ఉంటారు. ఈ ఎన్నికల్లో రైతులు నీటి సంఘం చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. పాలకవర్గ సభ్యులు చెరువుల నిర్వహణతో సాగు నీటిని పంట పొలాలకు విడుదల చేసుకుని పొదుపుగా వాడుకునేలా చర్యలు తీసుకుంటారు. అంతేకాకుండా రైతులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు సైతం చేపడుతారు. ఎన్నికలు నిర్వహించకపోడంతో కొన్ని చెరువుల తూములు, పంట కాల్వలు, అలుగులు శిథిలావస్థకు చేరుకున్నాయి. తూములు పనిచేయక సాగు నీరు రాక పలు చోట్ల పొలాలు నిరుపయోగంగా మారాయి. 2006వ సంవత్సరంలో రెండు సంవత్సరాల కాలానికి గానూ సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. వారి పదవీకాలం 2008లో ముగిసింది. అప్పటి నుంచి తిరిగి ఎన్నికలు నిర్వహించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమైనా నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి చెరువులను మరింత అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.



మొగుళ్లపల్లిలోని పెద్దమ్మ చెరువు

**నీటి సంఘాలతోనే అభివృద్ధి..**



నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకుంటేనే చెరువులు అభివృద్ధి చెందుతాయి. గతంలో నీటి సంఘాల పాలకవర్గాలు ఉండటం వలన నీటిని పొదుపుగా వాడుకోవడమే కాకుండా వాటి పర్యవేక్షణ కూడా పకడ్బందీగా ఉండేది. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం పేరుతో చెరువులను అభివృద్ధి చేసినా పట్టించుకునే వారు లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించాలి.

– గుండారపు తిరుపతి , రైతు మొగుళ్లపల్లి

# పశువుల ఆస్పత్రి మధ్యాహ్నమే బంద్

- సమయపాలన పాటించని వైద్యులు
- ఆస్పత్రి గేటుకు ఎడ్లను కట్టేసి నిరసన తెలిపిన రైతు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. అదే గ్రామానికి చెందిన తుంగల గోవర్ధన్ అనే రైతు రెండు ఎడ్లను తీసుకొని మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్లాడు. కానీ అక్కడ వైద్యులు, సిబ్బంది లేరు. ఆస్పత్రికి తాళం వేసి ఉంది. పశువైద్యులకు ఫోన్ చేసిన స్పందించలేదని రైతు తెలిపాడు. దీంతో ఆ రెండు ఎడ్లను గేటుకు కట్టేసి నిరసన వ్యక్తం చేశాడు. పది రోజుల కిందట తన ఎడ్లకు జబ్బు చేసిన మందులు కూడా బయట తీసుకో అని చిట్టి రాసి ఇచ్చినట్లు రైతు పేర్కొన్నాడు. సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకొని పశువులకు వైద్యం అందేలాగా దృష్టిసారించాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పశువైద్యాధికారి రాజబాబును ఫోన్‌లో సంప్రదించగా మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు భోజన విరామ సమయం అని, తనతో పాటు సిబ్బంది జిల్లా కేంద్రంలో సమావేశంలో ఉన్నారని తెలిపారు. అటెండర్లు విధులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు.



తాళం వేసిన ఆస్పత్రి గేటుకు కట్టేసిన ఎడ్లు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

కాళేశ్వరం: మహదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నేడు(మంగళవారం) నుంచి నవంబర్ 14 వరకు నిర్వహించబడుతుందని మహదేవపూర్ పశు ఆస్పత్రి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.రాజబాపు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు వారి గ్రామాలకు సంబంధించిన తేదీల్లో పశువులకు టీకా వేయించాలని కోరారు. టీకా నిర్వాహకులు కాళేశ్వరం క్లస్టర్, జూనియర్ వెటర్నరీ అధికారి తిరుపతి 89199 41484, మహదేవపూర్ క్లస్టర్ వెటర్నరీ అసిస్టెంట్ కె.నాగభూషణం ఫోన్ నంబర్ 94415 58754, సూరారం క్లస్టర్ గోపాలమిత్ర రాజబాబు ఫోన్ నంబర్ 93811 10469, పర్యవేక్షకులు డా.బీ.రాజబాపు, వెటర్నరీ వైద్యుడు 91212 13145 ఫోన్ నంబర్లను సంప్రదించి షెడ్యూల్ వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.

కాటారం/రేగొండ: రైతులు, పశుపోషకులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కాటారం, రేగొండ పశువైద్యాధికారులు రమేశ్, మైథిలీ మంగళవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. నేడు(బుధవారం) నుంచి నవంబర్ 14 వరకు నెల రోజుల పాటు ఆవు జాతి, గేదె జాతి పశువులకు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు, పశుపోషకులు గ్రామానికి వచ్చిన పశువైద్య సిబ్బందికి సహకరించి ఆవులకు, గేదెలకు టీకాలు వేయించాలని కోరారు.

# మత్తుపదార్థాలను ప్రోత్సహించొద్దు

- కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

కాళేశ్వరం: గ్రామాల్లో మత్తుపదార్థాలైన గుడుంబా, గంజాయి, గుట్కాలను ప్రోత్సహించొద్దని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మహదేవపూర్ మండలం ఎడపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్‌ను మహదేవపూర్ సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్‌కుమార్‌తో కలిసి నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు చేసి నంబర్ ప్లేటు లేని 3 వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. మత్తు పదార్థాలు విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలోకి కొత్తవారు వస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అలాగే గ్రామంలో పది లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ 2 ఎస్సై శశాంక్, పలిమెల, కాళేశ్వరం ఎస్సైలు రమేష్, తమాషారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణ

# పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

- డీపీఓ శ్రీలత

కాటారం: గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగించి ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత సూచించారు. మండలంలోని గంగారం గ్రామ పంచాయతీని మంగళవారం ఆమె పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి నిధులు, ఖర్చు, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కంపోస్టు ఎరువు తయారీని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్‌కు పలు సూచనలు చేశారు. పల్లె ప్రగతి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పల్లెప్రగతి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవడంతో పాటు తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



పల్లెప్రగతి పనులను పరిశీలిస్తున్న డీపీఓ శ్రీలత

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ




దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రఘుపతి

చిట్యాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఎంఈఓ కోడేపాక రఘుపతి చేతుల మీదుగా మంగళవారం స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాతలు, ఉపాధ్యాయుల ద్వారా సేకరించిన విరాళాలతో విద్యార్థులకు రూ.60వేలు విలువైన దుస్తులను కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి, ఉపాధ్యాయులు బోమ్మ రాజమౌళి, కూచనపెల్లి శ్రీనివాస్, బుర్ర సదయ్య, రాంనారాయణ, గడ్డం శంకర్, పీడీ సూదం సాంబమూర్తి, ఉస్మాన్‌అలీ, నీలిమారెడ్డి, సరళదేవి, విజయలక్ష్మీ, కల్పన, సుజాత, మూనిక, బుజ్జమ్మ, దాతలు మస్తందర్‌రెడ్డి, వీరన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గొడ్డలి, ఇనుపరాడ్లతో ఒకరిపై దాడి

శాయంపేట : మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఓ వ్యక్తిపై కొందరు గొడ్డలి, ఇనుపరాడ్లతో దాడికి దిగారు. ఈ సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ రంజిత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన చంద సుధాకర్ వ్యవసాయం చేసుకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సుధాకర్ ఇంటి పక్కనఉన్న చంద ప్రశాంత్‌తో ఇంటి స్థలం విషయంలో తరచూ గొడువలు జరుగుతున్నాయి. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగినప్పటికీ ప్రశాంత్ సుధాకర్‌తో గొడవ పడడం ఆపడం లేదు. ఈ క్రమంలో సుధాకర్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో ప్రశాంత్ కుటుంబ సభ్యులు వేసుకున్న పథకం ప్రకారం ప్రశాంత్, అతని తల్లి, చంద విజయ, అతడి అక్క, బావలు ఆకుతోట జ్యోతి, పూర్ణచందర్, మేనమామలు చింతపట్ల రాజు, కిట్టు కలిసి సుధాకర్ ఇంటిపైకి గొడ్డలి, ఇనుపరాడ్లు, కర్రలతో వెళ్లారు. ఇంటి బయట నిల్చున్న సుధాకర్ తలపై గొడ్డలితో, కాలుపై ఇనుపరాడ్లు, కర్రలతో దాడి చేసినట్లు సీఐ పేర్కొన్నారు. దీంతో సుధాకర్ భార్య చంద సంధ్య బయటికి వచ్చి తన భర్తపై దాడి చేయొద్దని అడ్డుపడగా సంధ్యను కూడా చేతులతో కొట్టినట్లు తెలిపారు. దీంతో చుట్టుపక్కల వారు ఆపే ప్రయత్నం చేస్తే వారిని చంపుతామంటూ బెదిరించి వెళ్లినట్లు తెలిపారు. సుధాకర్ తలపై, కాలుపై బలమైన గాయాలవడంతో వెంటనే 108 అంబులెన్స్ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సుధాకర్ భార్య సంధ్య ఫిర్యాదు మేరకు ప్రశాంత్, విజయ, జ్యోతి, పూర్ణచందర్, రాజు, కిట్టును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కాటారం: సీమంతం నిర్వహిస్తున్న సిబ్బంది



చిట్యాల: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ జయప్రద



రేగొండలో..



టేకుమట్ల: గర్భిణికి సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కాటారం: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని కొత్తపల్లి హైస్కూల్‌లో మంగళవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలతో తయారు చేసిన పోషకాహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. పోషక విలువలతో కూడిన ఆహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. ప్రతి గర్భిణీ రక్తహీనతతో ఉండకుండా ఐరన్ ప్రొటీన్‌తో కూడిన ఫుడ్ తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివరాణి, పాఠశాల హెచ్‌ఎం శారద, అంగన్‌వాడీ టీచర్స్ సులోచన, శ్రీలత, రేణుక, ఏఎన్‌ఎం, చిన్నారులు పాల్గొన్నారు.

**పౌష్టికాహారం తీసుకోవాలి**

టేకుమట్ల: గర్భిణులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ సరోజన అన్నారు. మంగళవారం మండలంలోని సోమనపల్లి, టేకుమట్ల సెక్టార్ లేవల్ అంగన్‌వాడీ పోషణ మాహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే శిశువు ఎదుగుదల సరిగా కొనసాగుతుందని అన్నారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని కిశోర బాలికలు తీసుకోవాలని దీంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ రాజు, మానస, అంగన్‌వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని అందుకుతండాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణమాసోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద హాజరై మాట్లాడుతూ. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేపించారు.

రేగొండ: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. మండలంలోని రేపాకలో పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. ప్రతీ అంగన్‌వాడీ టీచర్ తన పరిధిలోని బాలింతలు, గర్భిణులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార్, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, రమాదేవి, శంకరమ్మ, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ



పరామర్శిస్తున్న మధు

మల్హర్: మండలంలోని రుద్రారంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు అప్పాల కొమురయ్య వెన్నెముకకు సంబంధించిన శస్త్రచికిత్స చేసుకున్నాడు. దీంతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం కొమురయ్యను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలిసుకున్నారు. ఆయన వెంట నాయకులు నారాయణ, బుడిగే వెంకటేశ్, కొమ్మర లక్ష్మణ్, వెంకటచారి, సత్యనారాయణ, పెద్ద లింగయ్య, సంపత్, వెంకటస్వామి, రవి, సతీష్, రాము, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల: మండలంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మూడేళ్ల క్రితమే బస్టాండ్ నిర్మాణం పూర్తి అయిన ఇంత వరకు ప్రారంభించక పోవడం ఎంటనీ ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్, కౌశిక్, శేషివర్ధన్, అభిరామ్, గణేష్, హేమంత్, జయప్రకాశ్, వినయ్, సూరజ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న శ్రీకాంత్

# ఆశవర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ములుగు రూరల్: ఎదిర పీహెచ్‌సీ పరిధిలో లక్ష్మీపురం ఆశవర్కర్ లక్ష్మి బండ్లవాగు దాటుతూ ప్రమాదవశాత్తు వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిందని, ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆశాల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నం నీలాదేవి కోరారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ టీఎస్ దివాకరకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విధి నిర్వహణలో మరణించిన ఆశా వర్కర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

# సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

వాజేడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాజేడు వైద్యాధికారి మధుకర్ విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మధుకర్